# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 30 ఏప్రిల్, 2025 | పేజీలు :08


# భూభారతితో భూసమస్యల పరిష్కారం

కలెక్టర్ అభిలాష అభినవ్




ప్రజాపక్షం/బైంసా :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం అమలుతో సాదా బైనమా ప్రక్రియ తిరిగి అమలులోకి రానుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.మంగళవారం కుభీర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నో ఏండ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతన భూభారతి (ఆర్వోఆర్ చట్టం2025) ను రూపొందించిందన్నారు.ఈ చట్టం అమలుతో ధరణి చట్టం అమలుకు పూర్వం వినియోగంలో ఉన్న సాధాబైనమా ప్రక్రియ వినియోగంలోకి రానుందని,దీంతో ఎన్నో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.ధరణి చట్టంతో భూసమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ,కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చిందన్నారు.ఈ భూభారతి చట్టం అమలుతో దాదాపు అన్ని భూ సమస్యలకు తహసిల్దార్ స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందన్నారు.నూతన చట్టం ప్రకారం ప్రజలు భూ సమస్యలకు దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత అధికారులు ఖచితంగా నిర్దిత గడువులోగా ఆ దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు.త్వరలోనే గ్రామా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి ప్రజలు తమ భూ సమస్యల దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం సదస్సుకు హాజరైన ప్రజలు,రైతుల భూ సమస్యలు విని,పరిష్కారానికి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు.ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్(రెవెన్యూ) కిషోర్ కుమార్,మండల ప్రత్యేక అధికారి శంకర్,తహసిల్దార్ శివరాజ్,ఎంపీడీవో నవనీత్ అధికారులు,ప్రజలు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు సిద్ధం

కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మే 4న నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లను ఎస్పి డివి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ లతో కలిసి పరిశీలించి అనంతరం సంబంధిత శాఖల అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగనున్న నీట్ పరీక్షకు 287 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఇందుకు గాను జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మే 4వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలను పూర్తి బందోబస్తుతో భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాల రవాణా జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం రైతులకు చుట్టం



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రజాపక్షం / కోనరావుపేట : భూ భారతి చట్టం రైతులకు చుట్టమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సును కోనరావుపేట మండలం నిజామాబాద్ లో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం, భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. భూ భారతి చట్టం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రుల సమక్షంలో చట్ట ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న కని వాటిని మనం పొందలేక పోయామని పేర్కొన్నారు. గతంలో అసైన్ మెంట్ కమిటీ ఉండేదని, ధరణి చట్టం తో దానిని తొలగించారని వివరించారు. ధరణి చట్టానికి సరైన ప్రణాళికలు లేకుండా రూపొందించారని విమర్శించారు. తాత ముత్తాతలు కొన్న భూమిలును ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్ళకే పట్ట ఉండటంతో రైతులు చాల ఇబ్బందులు ఎదురుకొన్నారని గుర్తు చేశారు. పేద వారికి ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసింది తమ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,500 సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దశాబ్దాల కల ఎస్సి వర్గీకరణ అమలు చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా కొన్ని కార్యక్రమాలను అమలు చేసుకోవాలి త్వరలోనే వాటిని అమలు చేసుకుందామని, యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నామని వివరించారు. దీని ద్వారా సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, తహసిల్దార్ వరలక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, చేపూరి గంగాధర్, ఏంఎసి డైరెక్టర్లు అజీం పాషా, బాశెట్టి నాగరాజు, వాల్యా నాయక్, నాయకులు పెంతల శ్రీనివాస్, బొర్ర రవీందర్, సదానందం, దర్ర రవి, అవధూత శ్రీధర్, ఎలగందుల లవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలి



ప్రజాపక్షం / మల్హపూర్ : ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా సాతారం పెద్ద వాగును పర్యవేక్షించి ఇసుక రీచ్ ను ఏర్పాటు చేసి అడ్డుకట్ట వేయాలని కరాఖండిగా అధికారులను ఆదేశించారు. పర్మిషన్ ఉంటేనే ఇసుక రవాణా చేయాలని అక్రమ రవాణా చేస్తే భారీ జరిమానాలతో పాటు కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలు మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదు. ఇసుక రీచ్ పేరుతో పర్మిషన్ తీసుకుని పాతదామరాజ్ పల్లి, వాల్గొండ గోదావరి నది నుండి అక్రమంగా ఇసుకను పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో రాత్రి పగలు అనే తేడా లేకుండా ఇసుక తరలిస్తున్నా అసలు మండలంలో ఇసుక దందా జరగడమే లేదనే విధంగా వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది మాఫియాకు సహకరించడంతో మండల స్థాయి అధికారుల కళ్ళు గప్పి ఇసుక అక్రమ దందాకు తెర లేపుతున్నారు.

సాతారం పేరుతో పరిమిషన్ తీసుకుని గోదావరి ఇసుక రవాణా చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమ దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. అక్రమ ఇసుక వ్యాపారంతో ఇటీవల ఇసుక లోడుతో అతివేగంగా వెళుతున్న ట్రాక్టర్లు అదుపుతప్పి బోల్తా పడిన ప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం వారికి విధులు పట్ల ఉన్న బాధ్యతను గుర్తుచేస్తుంది. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మాత్రం మండలంలో ఆచరణలో లేదు అనడానికి ఇసుక అక్రమ దందా నిదర్శనంగా నిలుస్తోంది.

# సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తా..

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజాపక్షం / ధర్మపురి :** సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పట్టణంలోని 5,13వ వార్డుల్లో ఉన్నటువంటి సమ్స్యలను తెలుసుకోవడానికై మంగళవారం వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్యటించారు. ముఖ్యంగా వార్డుల్లో తాగునీరు, డ్రైనేజి, విద్యుత్ వంటి తదితర సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ఉన్న 15 వార్డుల్లో దశల వారీగా పర్యటించి వార్డుల్లో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మొదటి రోజు 5,13 వార్డులను ఎంచుకున్నానని అన్నారు. పట్టణంలో ప్రతి రోజున సరఫరా అయ్యే మంచి నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటానని ముఖ్యంగా తాగునీటి సమస్య ఉన్నచోట నూతనంగా బోరును వేయించి తక్షణం సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హాయాంలో తలాపున గోదావరి ఉన్నప్పటికి తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటానని అన్నారు. ధర్మపురికి లాండ్ మార్క్‌గా ఉన పురాతన చింతామణి చెరువు కట్టను హైదరాబాద్‌లో ఉన్న ట్యాంక్ బండ్ లాగా చేసి గోదావరి నుండి చింతామణి చెరువులోకి ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా నీటిని నింపడానికి చర్యలు చేపడతామని అన్నారు. చెరువు కట్టపై సాయంత్రం వాకింగ్ చేయడానికి విద్యుత్ లైట్లు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలనే సమస్య నా దృష్టికి వచ్చిందని అట్టి పనిని త్వరలోనే చేపడతామని అన్నారు. గోదావరిలో మురుగు కాలువ కలవకుండా సీనరేజ్ ప్లాంట్ కోసం రూ.లు 17 కోట్లు అవసరం ఉందని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని రానున్న రోజుల్లో ధర్మపురికి శాశ్వత మంచినీటి పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం ప్రజలవెంటే ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, నాయకులు ఎస్. దినేష్, వేముల రాజు, చీపిరిశెట్టి రాజేష్, సీపతి సత్యనారాయణ, ధర్మకర్తలు తదితరులు ఉన్నారు.

## అనుమతి లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఎలాంటి అనుమతులు లేకుండా ప్రచారాలతో అడ్మిషన్లు చేస్తున్న కరీంనగర్ పట్టణంలోని రేకుర్తిలో నిర్వహిస్తున్న బన్సల్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సంధర్బంగా రవీందర్ మాట్లాడుతూ బన్సల్ జూనియర్ కళాశాల, ఐఐటి, జేఈఈ, నీట్ ఫౌండేషన్ పేరుతో ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేస్తున్న కళాశాలకు ఇంటర్ బోర్డు నుంచి ఎలాంటి అనుమతులు లేవన్నారు. దీనిపై ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు 2025 26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఏ కళాశాలకు సైతం అనుబంధ గుర్తింపు ఇవ్వలేదని, బన్సల్ పేరుతో జూనియర్ కళాశాల అని ప్రచారాలు చేస్తున్న కళాశాలలో చేరి విధ్యార్థులు మోసపోవద్దని రవీందర్ అన్నారు. అదే విధంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక కళాశాలలు జేఈఈ మెయిన్స్‌లో రిజర్వేషన్ కేటగిరిలో వచ్చిన ర్యాంకులను జనరల్ ర్యాంకులుగా ప్రకటిస్తూ విధ్యార్థులను మోసం చేస్తున్నారని, దీనిపై విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆర్‌బివిఆర్‌ఆర్‌లో ఉపోరియా 2కె25

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ఆర్‌బివిఆర్‌ఆర్ బిఎడ్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు రానున్న రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉన్నతస్థాయిలో స్థిరపడాలని ఆర్‌బివిఆర్‌ఆర్ సంఘం కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లిలోని రెడ్డి సంఘం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన బిఎడ్ కళాశాల పూర్వ, ప్రస్తుత విధ్యార్థులకు ఉరోపియా 2కె25 పేరుతో గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజబహుదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విధ్యార్థులు చేసిన స్వాగత నృత్యం చూపరులను ఆకట్టుకుంది. సంఘం జిల్లా అధ్యక్షుడు నరహరి జగ్గారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌లు కసిరెడ్డి రాణిరెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి, కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి,కళాశా ల అధ్యాపక బృందం, విద్యార్థులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం మహిళల ఆందోళన

### వాటర్‌ట్యాంకు ఎక్కేందుకు యత్నం, అడ్డుకున్న పోలీసులు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ మహిళలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. వాటర్ ట్యాంకు ఎక్కేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకుని సర్ది చెప్పి కిందకు దించారు. ఈ సంధర్బంగా మహిళలు మాట్లాడుతూ గ్రామంలో అనర్హులను ఎంపిక చేశారని, ఇండ్లు లేక పరదాలు కట్టుకుని నివసిస్తున్న వారిని అర్హులుగా ఎంపిక చేయలేదని వాపోయారు. తిరిగి సర్వే చేసి అర్హులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎవరికి పేర్లు చెబుతారో వారినే ఎంపిక చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు గ్రామంలో పకడ్బందీగా సర్వే నిర్వహించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.

### మున్సిపల్ భవనం ఎక్కి...



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన దివ్యాంగుడు కోటేశ్వర్ గౌడ్ఇందిరమ్మ ఇల్లు రాలేదని జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం భవనం ఎక్కిన నిరసన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు రాకుండా అనర్హులకు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులైన తాను ఇందిరమ్మ ఇల్లుకు అర్హుడని, తనకు అన్యాయం జరిగిందని వాపోయారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సింగరేణిలో నిబంధనల ఉల్లంఘనలతో ప్రమాదాలు

### అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలకై ఎంవిఐకి ఫిర్యాదు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండంలోని సింగరేణి ఫైవింక్లయిన్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ఒ.బి. రిమూవల్ వర్క్ తొలగింపు పనులకు వినియోగిస్తున్న భారీ వాహనాలు ప్రభుత్వం నిర్ణయించిన భద్రతా ప్రమాణాలు, రవాణా నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘిస్తున్నాయని, నిబంధనలు పాటించేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేసినట్లు సామాజిక కార్యకర్త బూరుగు వంశీకృష్ణ తెలిపారు. వాహనాల అధిక లోడ్, నిర్వహణ లోపం, అధికారుల అలసత్వం కారణంగా కార్మికుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ఓవర్‌లోడ్, బ్రేకులు పనిచేయని స్థితి వల్ల ఇప్పటికే ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పలు ప్రమాదాలు జరిగి కార్మికులు గాయపడిన సంఘటనలు నమోదయ్యాయన్నారు. వాహనాల నిర్వహణ, లోడ్ పరిమితి, డ్రైవింగ్ నిబంధనలు వంటి అంశాల్లో కనీస జాగ్రత్తలు పాటించకుండా ప్రాజెక్టులో రవాణా జరుగుతోందన్నారు. ఓపెన్ కాస్టు ప్రాజెక్టు వద్ద వాహనాల రాకపోకలపై తక్షణ తనిఖీలు జరపాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వాహనాల నిర్వహణ తప్పనిసరిగా పాటించేలా చూడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రాజెక్టు అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా మైన్స్, భద్రతా, ఆర్‌టిఎ, కార్మికశాఖలు సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులు ప్రణాళికతో చదివితే లక్ష్యాలు సాధించవచ్చు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** విద్యార్థులు ప్రణాళికతో చదివి యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని జగిత్యాల పట్టణ సిఐ సూరం వేణుగోపాల్ అన్నారు. ఎర్త్ ఫౌండేషన్ యువతను బాధ్యతాయుతమైన స్థానంలో నిలుపుతుందని వేణు గోపాల్ అన్నారు. ఎర్త్ ఫౌండషన్ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహిస్తున్న పోలీసు, డిఫెన్స్ పరీక్షల్ల ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత షూ పంపిణీ కార్యక్రమం ఫౌండేషన్ డైరెక్టర్ ముద్రబోయిన రాజు మంగళవారం చేశారు. ముఖ్య అతిథిగా జగిత్యాల టౌన్ సిఐ సూరం వేణు గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా సి ఐ మాట్లాడుతూ విద్యార్థులు దేశ రక్షణ రంగంలో ఉద్యోగాలు చేయుటకు ముందుకు వచ్చేలా చేసిన ఎర్త్ ఫౌండేషన్ కు అభినందనలు తెలిపారు. ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమం అందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. మరొక అతిథి అబాకస్ నిపుణులు గంగాధర్ పాల్గొని జగిత్యాల యువత కోసం ఆర్మీ శిక్షణ ఇవ్వడం మంచి శుభపరిణామని, తనవంతుగా విద్యార్థులకు గణితంలో మెళుకువలు నేర్పేల సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మంగళంపల్లి రాజు, సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, నాగరాజు,ట్రైనర్ అనిల్, విద్యార్థు, పాల్గొన్నారు.

## జూన్‌లో జరిగే పార్టీ మహాసభలను విజయవంతం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జూన్‌లో పెద్దపెల్లి జిల్లాలో జరిగే సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. మంగళవారం రోజున హైదరాబాద్ లో సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో పెద్దపల్లి జిల్లా రిపోర్టు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సిపిఐ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నట్టు వెల్లడించారు.

## శ్రీనివాస్ కుటుంబానికి రూ.57వేలు విరాళాలు

**ప్రజాపక్షం / ధర్మపురి :** ఇటీవల దుబాయిలో పాకిస్తానీ చేతిలో హత్యకు గురైన మృతుడు శ్రీనివాస్ కుటుంబానికి మంగళవారం రూ.లు 57వేలు పోగు చేసి విరాళాలు అందజేశారు. మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన స్వర్గం శ్రీనివాస్ ఇటీవల దుబాయిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. శ్రీనివాస్ కుటుంబం దీన పరిస్థితిని తెలుసుకుని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో విరాళాలు పోగు చేశారు. మృతుని తల్లి రాజవ్వ పేరు మీద బ్యాంక్‌లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. ధర్మపురి దమ్మన్నపేట హిందూ ఐక్యవేదిక నేతలు కస్తూరి రాజన్న, స్థంభంకాడి మహేష్, బెజ్జారపు లవన్, తిరమందాసు సత్యనారాయణ, బండి ప్రవీణ్, దివిటి శ్రీధర్, మధు, అంజయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా జనసమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** తెలంగాణ జన సమితి పార్టీ 7వ ఆవిర్భావ వేడుకలను జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్‌లో మంగళవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏశాల గంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ కంతి మోహన్ రెడ్డి హజరై మాట్లాడారు. ప్రజా సమస్యల పై పోరాటంలో తెలంగాణ జన సమితి పార్టీ ముందుంటుందని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై విద్యార్థి, నిరుద్యోగం, రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ అని మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్, మండల అధ్యక్షులు కంతి రమేష్, మాజీ ఎంపిటిసి రాజారెడ్డి, తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు కాట దశరథ్ రెడ్డి, కంతి లింగారెడ్డి, కంతి ప్రశాంత్, నాగులపేట నర్సయ్య, పెద్ద రాజం, గజ్జ రమేష్, గజ్జ శేఖర్, కంతి రాకేష్, కల్లెడ స్వామి, కంతి గంగాధర్, కచ్చకాయల వసంత్, పత్తిరెడ్డి శ్రీనివాస్, గట్టు మల్లయ్య, ఎండి. సలీం, హన్మండ్లు, పాల్గొన్నారు.

## 139వ మేడే కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీలు పెంచాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శికడారి రాములు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లెల్ల, నేరేళ్ల లో 139వ మే డే కరపత్రం స్థానిక హామాలీ కార్మికులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. హామాలీలకు జిల్లా వ్యాప్తంగా ఒకే కూలీ విధానం ఉండేలా కలెక్టర్ చొరవ తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల కార్మికులను నియంత్రించాలని స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పిస్తూ ప్రమాద భీమా 10లక్షలు ఇవ్వాలని కోరారు. మే డే ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, హామాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చుపల్లి శంకర్, బర్ర రాజయ్య, బర్ర శ్రీను, బోడ ఎల్లయ్య, కోమటి కిషన్ రెడ్డి, కోడ ఎల్లయ్య, బట్టు చంద్రం, అకారపు దేవయ్య, శ్రీను, మధు, దేవరాజు, ఎల్లం, శంకర్, శేఖర్, అనిల్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరిగా అమలు చేయాలి

### నెలవారీ నేర సమీక్షలో కరీంనగర్ సిపి గౌస్ ఆలం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధికారులను ఆదేశించారు. కరీంనగర్ పోలీసు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించగా పోలీసు అధికారులకు సిపి పలు కీలక సూచనలుచేశారు. స్థానిక సిఐలు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలన్నారు. డివిజన్ల వారీగా ఏసిపిలు ప్రతి నెల నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సిసిసి ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఎస్‌హెచ్‌వోలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్స్‌పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలన్నారు. పరిరసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్‌ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్షించి వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలన్నారు. పోలీసు స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలి వేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు. రికార్డు నిర్వహణ, సిసిటిఎన్‌ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్ పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జిగా నియమించాలని, తిరిగి సెక్టార్‌లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. తద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. . సమావేశంలో అడిషనల్ డిసిపి ఎ.లక్ష్మి నారాయణ, రూరల్ ఏసిపి శుభం ప్రకాష్, ప్రొబెషనరీ ఐపిఎస్ వసుంధర, అడిషనల్ ఎస్పీ నరేందర్, ఏసిపిలు వెంకటస్వామి (టౌన్), హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్, యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్‌బి), మాధవి (ఫంక్షనల్ వర్టికల్స్), వేణుగోపా (సిటిసి), కాశయ్య (సిసిఎస్)లతో పాటు కమిషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్స్‌పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్‌లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్‌హెచ్‌వోలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతర మహోత్సవానికి ముస్తాబైన ఆలయం

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని అతిపురాతన ఆలయం అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైంది. మహోత్సవంలో భాగంగా బుధవారం నుండి స్వామి వారికి అభిషేకం, విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురారోపణం, స్థాపిత మండపారాధన, ధ్వజారోహణం, గరుడ కళ్యాణం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు వెంకటేశ్వర చార్యులు తెలిపారు. అలాగే గురువారం స్థాపిత మండపారాధన, పంచసూక్త హోమం, భేరితాడన పూజావిధి, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అలాగే శుక్రవారం స్థాపిత మండపారాధన, స్థాపిత హోమం స్వామివారి ఎదురుకోలు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం, అన్నదానం, మహాపూర్ణాహుతి, ఆశీర్వచనం, సాయంత్రం రథయాత్ర, బలిహరణం, ఉంజల్ సేవ, ఏకాంత సేవ నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం స్వామివారి కళ్యాణం అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు లోక రమణారెడ్డి, ధర్మారపు సుధాకర్, బోడ రమేష్ తదితరులు మంగళవారం తెలిపారు.

## అంతర్గాం ఇన్‌చార్జి తహసీల్దారుగా యాకన్న



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల ఇన్‌ఛార్జి తహసీల్దారుగా బి.యాకన్న మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండ్‌గా యాకన్న పనిచేస్తున్నారు. అంతర్గాం ఇన్‌ఛార్జి తహసీల్దారుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. అంతర్గాం తహసీల్దారుగా పనిచేసిన తూము రవీందర్ పటేల్, నా యబ్ తహసీల్దారుగా పనిచేసిన జె.సతీష్‌రావులు సెలవులపై వెళ్లారు. దీంతో కార్యాలయ విధులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా యాకయ్యకు బాధ్యతలు అప్పగించారు. ఇన్‌ఛార్జి తహసీల్ధారు బి.యాకన్నకు కార్యాలయం అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

## ఇందిరమ్మ కమిటీ పేరుతో అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం



**ప్రజాపక్షం/శంకరపట్నం:** ఇందిరమ్మ ఇండ్ల కమిటీల పేరుతో అర్హులైన లబ్దిదారులకు అన్యాయం చేస్తే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి హెచ్చరించారు. సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమ్మిరెడ్డి మాట్లాడారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ పేరుతో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ కేవలం ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ నాయకులు సిఫారసు చేసిన జాబితానే అధికారులు సర్వే చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరు చేస్తామని చేసిన వాగ్దానం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని, లేని పక్షంలో అర్హులైన లబ్దిదారులతో పెద్ద ఎత్తున మండల కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, బిజెపి నాయకులు దొంగల రాములు, దాసారపు నరేందర్, బిజిలి సారయ్య, చెర్ల శ్రీనివాస్, గూళ్ల రాజు, గుర్రం శ్రీనివాస్, అమరగొండ రాజయ్య తదితరులున్నారు.

## నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యుజి ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని డిఆర్‌వో వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యుజి ప్రవేశ పరీక్ష రాసే 2975 మంది విధ్యార్థుల కోసం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్ష కేంద్రాలలో విధ్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని పేర్కొన్నారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సిసిటివి మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మే 4 ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు విధ్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. 1.40 గంటల లోపు విధ్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్‌కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో నీట్ పరీక్ష జిల్లా కో ఆర్డినేటర్ పంకజ్ కుమార్, జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా వైధ్యాధికారి వెంకటరమణ, ఎంపిడిసిఎల్ ఏడిఈ లావణ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఏసిపి మాధవి, అగ్నిమాపక డిఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్ర దాడికి నిరసనగా వర్తక, వ్యాపారస్తుల బంద్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గత మంగళవారం కాశ్మీర్ రాష్ట్రంలో అనంతనాగు జిల్లా పహల్గాం గ్రామంలో సాధారణ పౌరులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 28 మంది పౌరులను హత్య చేసిన ఉగ్రవాదుల కఠినంగా శిక్షించాలని పెద్ద పల్లి వర్తక వ్యాపారస్తులు పెద్దపల్లి పట్టణంలో బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్థానిక రిఫ్రిజిరేషన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష,కార్యదర్శి,కమల్ కిషోర్ శారద, సయ్యద్ మస్రత్‌లు మాట్లాడుతూ దాడి సంఘటనలు తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ ఘటనలో మరణించిన వారికి సంతాపం తెలియజేస్తున్నామని, అలాగే దాడిలో గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని, ఉగ్ర దాడికి నిరసనగా మంగళవారం రోజున ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఇచ్చిన బందు పిలుపుమేరకు వ్యాపార వర్గాలు కూడా లాక్ డౌన్ మాదిరిగా బందు నిర్వహించారని ,సోదర భావంతో శాంతియుతంగా జీవించే భారతదేశంలో తీవ్రవాదానికి స్థానం లేదని,తీవ్రవాదాన్ని అణిచివేయాలని కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న మద్దతుగా మా చాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి కొమరవెల్లి జయప్రకాష్, ఉపాధ్యక్షులు మాడూరి వినోద్ కుమార్, కూరగాయల వ్యాపారస్తులు, ఆటో యూనియన్ నాయకులు వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు : ఎడిఎ అంజని

**ప్రజాపక్షం/ముత్తారం :** ఎ రువుల దుకాణాలలో నకిలీ మందులు విక్రయిస్తే చర్య లు తప్పవని ఏడి ఏ అంజని హెచ్చరించారు. మంగళవా రం పెద్దపల్లి జిల్లా ము త్తారం మండలంలోని అడ వి శ్రీరాంపూర్, ఓడేడ్, ముత్తారం గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను ఏ డి ఏ అంజని ఆకస్మికంగా తనకి చేశారు.అనంతరం మండలం వ్యవసాయ శాఖ అధికారుల తోపాటు,సింగిల్ విండో కార్యాలయంలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ వరి పంట కోసిన తర్వాత ధాన్యంలో 17 శాతం తేమశాతం ఉండేటట్లు అరపెట్టాక దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.రైతులు నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని శుభ్రపరుచుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు.గత నాలుగు రోజుల వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ ద్వారా తెలియజేస్తున్న సందర్భంగా రైతులందరూ ధాన్యాన్ని పట్టాలతో కప్పి కాపాడుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సదుపాయాలు కల్పించాలని సంబంధిత కేంద్రాల సిబ్బందిని ఆదేశించారు.అంతేకాకడా మండలంలోని ఫెర్టిలైజర్ దుకాణాల తనిఖీలో భాగంగా యాజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సూచించారు.ఫెర్టిలైజర్ షాపులలో రికార్డులను సక్రమంగా మెయింటెన్ చేయాలని, రైతులు కొన్న విత్తనాలు, ఎరువులకు రశీదులు అందించాలన్నారు.నకిలీ ఎరువులు,విత్తనాలు విక్రయించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనూష,ఏపిఎం దొమ్మటి పద్మ, వ్యవసాయ సహకార సంఘం కార్యనిర్వహణ అధికారి దాసరి ప్రసాద్ గౌడ్, ఏ ఈ వో లు శ్రీలేఖ,హారిక, సి సి తిరుపతి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి లాయర్ల చేయూత

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** చిన్న తనంలోనే కంటిచూపు మందగించి ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న బాలికకు యువ లాయర్లు అండగా నిలిచి భరోసా కల్పించిన సంఘటన మద్దునూర్‌లో జరిగింది. చిన్నతనంలో తండ్రి రవిని కూడా కోల్పోగా ఆ కుంటుంబం పరిస్థితి దయనియంగా మారింది. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గజ్జెల గంగజల(18) చిన్నతనం నుండే షుగర్ వ్యాధి ఉండడం మూలంగా కంటి చూపును కూడా కోల్పోయింది. అయితే ఆ కుటుంబాన్ని పేదరికం వెంటాడుతోంది. పెద్ద ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయిస్తే కంటి చూపు వచ్చే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పినప్పటికి డబ్బులు లేక ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి. నేలకొనడం కూతురు పరిస్థితి చూసి తల్లి భాధపడడం తప్పా చేసేదేమి లేకుండపోతోంది.దీంతో వీరు ఇంటివద్దనే ఉంటోంది. ఆపరేషన్ చెయించే ఆర్థిక స్థోమత వారికి లేకపోవడంతో ఇంటి వద్దే ఉంటున్న ఆమే పరిస్థితిని తెలుసుకున్న మద్దునూర్ కు చెందిన యువ న్యాయవాది గజ్జెల రాజు ఇట్టి విషయాన్ని జగిత్యాల బార్ అసోసియేషన్, తన తోటి అడ్వకేట్స్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే వారు స్పందించి గంగ జలకు కొంత ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న పేదవారికి ఎంతో కొంత తోచిన విధంగా సహాయం చేయడం సామాజిక భాధ్యతని న్యాయవాదులు తెలిపారు.

## పదేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసిందే కెసిఆర్

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల పాలనలో ప్రజలను బూటకపు హామీలతో మోసం చేసిందే కెసిఆర్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల రాజు విమర్శించారు. ఎన్నికల తర్వాత అసెంబ్లీకి, ప్రజల మధ్యకు రాకుండా ఇటీవల బిఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరై మరో మారు ప్రజలను కల్లబొల్లి మాటలతో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన అంబాల రాజు మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనలో బూటకపు హామీలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, దళితుడిని ముఖ్యమంత్రి, ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి బూటకపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, జమ్మికుంట మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధానకార్యదర్శిమ్యాకమల్లఅశోక్, కాంగ్రెస్ మడిపల్లి గ్రామశాఖ ఉపాధ్యక్షుడు మంగ అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాముడి సూర్యతేజారెడ్డి తదితరులున్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం / కోనరావుపేట :** ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా తరలించాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. నిజామాబాద్ గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌తో హామాలీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. హామాలీలకు వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని త్రాగు నీటి అన్ని వసతులు కల్పించాలని సూచించారు.

**స్వయంగా నీటి రుచి చూసిన విప్, కలెక్టర్:**కోనరావుపేట మండలం మర్తనపేట, గొల్లపల్లి గ్రామంలో పలు బోర్లను కలెక్టర్ సందీప్ కుమార్‌ఝాతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. కలెక్టర్ గ్రామస్థులతో మిషన్ భగీరథ నీరు సరఫరాపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**నూతన బోర్లు మంజూరు:**కోనరావుపేట మండలంలోని మర్తనపేట 2, గొల్లపల్లి 1, మర్రిమడ్ల 1 నూతన మోటార్లను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. గొల్లపల్లిలో చేతి పంపులోని నీళ్లను జిల్లా కలెక్టర్ ప్రభుత్వ విప్ స్వయానా తాగి రుచి చూశారు. నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇల్లు పరిశీలనకోనరావుపేట మండలంలో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇల్లు ను జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ పరిశీలించారు. లబ్దిదారులు కలకుంట్ల రమణతో మాట్లాడి మీ ఇల్లు పూర్తయ్యాక వచ్చి చాయి తాగుతానని తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు. తమ చిరకాల వాంఛ నెరవేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్ర భుత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఎల్లయ్య, తహశీల్దార్ వరలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి,నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల వృత్తిని కాపాడండి

**ప్రజాపక్షం / ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల కేంద్రంలో స్వర్ణకారులు గ్రామపంచాయతీ ముందర నిరాహార దీక్ష చేపట్టారు. నేటికీ ఆరువ రోజుకు చేరుకున్నాయి. మాచారెడ్డి మండల స్వర్ణకారులు వివిధ మండలాల స్వర్ణకారులు డాక్టర్ రాజారాం మద్దతు తెలిపి రిలే నిరాహార దీక్షలు కూర్చుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ జగదాంబ జువెల్లర్ షాప్ కు పర్మిషన్ ఇవ్వద్దు షాపును ప్రారంభించొద్దు అని స్వర్ణకార కుటుంబాలను రోడ్డుపాలు చేయొద్దని ముస్తాబాద్ మండల స్వర్ణకార సభ్యులు నిరాకరిస్తూ జువెలర్స్ షాప్ కు ఎటువంటి పర్మిషన్ ఇవ్వొద్దని ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఇదే కాక కార్పొరేట్ జువెల్లర్ షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయని స్వర్ణకాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి కార్పొరేట్ జువెలర్స్ షాపు లైసెన్సు పరిమిషన్ ఇవ్వద్దని స్వర్ణకార కడుపులు కొట్టొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. మండల స్వర్ణకార సంఘం చింతోజి బాలయ్య. కృష్ణమూర్తి సత్యనారాయణ ముస్తాబాద్ పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, రమణ, కిషన్, శ్రీనివాస్, మండలాల స్వర్ణకారులు వివిధ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## జమ్ము కశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జర్నలిస్టుల నివాళి

**ప్రజా పక్షం/ వేములవాడ టౌన్:** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలోని బైసరన్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టన బెట్టుకున్న ఉగ్రవాదుల దుశ్చర్యను వేములవాడ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం( టియుడబ్ల్యూజే హెచ్ 143) తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద చర్య అని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ అన్నారు. ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని చెక్కపల్లి బస్టాండ్ తెలంగాణ తల్లి విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే హెచ్ 143 జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఫీక్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా టెంజు ప్రధాన కార్యదర్శి అజీమ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు, కార్యవర్గ సభ్యులు జిల్లా రమేష్, చౌటుపల్లి వెంకటేష్, దెబ్బేటి ప్రవీణ్, షబ్బీర్, వేణు, షేక్ రియాజ్, బండి హరీష్, జబ్బార్, జునైద్, శ్యామ్, ఆసిమొద్దీన్, నయీమ్, ఎంఎ.ఇమ్రాన్, ప్రసాద్, ఫాహద్, సోహెల్, షోయబ్, సంతోష్ లు పాల్గొన్నారు.

## కరాటే పోటీ విజేతకు బ్లాక్ బెల్టు ప్రదానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** మంకీ ఫస్ట్ కింగూఫూ సెల్ఫ్ డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమి ఇండియా సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజులు హైదరాబాద్ నాగోల్‌లో ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సిహెచ్. మధున్నయ్య (మదన్ కుమార్), ఫౌండర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ నింజా డీ డిగ్రీ అధ్యక్షతన కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్ పోటీలు నిర్వహించారు. పోటీలలో తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి 30 మంది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ విభాగంలో గ్రాండ్ మాస్టర్ మధునయ్య పర్యవేక్షణలో స్పారింగ్, కటాస్, కర్రసాము, నాన్ చాక్, తల్వార్ విభాగాలలో విన్యాసాలు సాధించిన మాస్టర్లకు వివిధ హోదాలలో బెల్టులు ప్రదానోత్సవం చేశారు. సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన పోగుల రంగయ్య బ్లాక్ బెల్ట్ విభాగంలో 2వ డాన్ ఏ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా రంగయ్య ఇండియన్ గ్రాండ్ మాస్టర్ మధునయ్య, సంస్థ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అలుగునూరి రాజారావు, వైస్ ప్రెసిడెంట్ సంకె రవీందర్, జాయింట్ సెక్రటరీ బచ్చాల అంజన్న, ట్రెజరరీ అసాది పురుషోత్తం, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సుధాకర్, మధుకర్, మానుపాటి రాజయ్య, మహేంద్రనాథ్ కుమార్, నర్సయ్య లకు ధన్యవాదాలు తెలిపారు.

## కార్మిక ధార్మిక అభివృద్ధికి కృషి

### జిల్లా కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ఎఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ యాత్రను ప్రెస్‌క్లబ్ నుండి గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా లహరిగ్రాండ్ వరకు జై బాపు, జై భీం, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. గాంధీ చౌరస్తా వద్ద ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం లహరి గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్‌కమిటీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఐసిసి సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డిలు మాట్లాడారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లోని చురుకుదనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి ప్రభుత్వ విప్‌గా అవకాశం ఇచ్చారన్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే వారికి తప్పక గుర్తింపు వస్తుందన్నారు. కేసిఆర్ మొన్నటి సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని విలన్‌గా చిత్రీకరించారన్నారు. కేసిఆర్ తన పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ప్రజాస్వామ్యం, సామ్యావాదం కలిగిన పార్టీ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకే గూటి పక్షులని అన్నారు. సోనియా గాంధీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్దించిందన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి ఏఐసిసి ఇచ్చిన సూచనలు అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు కృష్ణారెడ్డి, పక్రుద్దీన్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, కరీంనగర్‌పార్లమెంట్ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, నాయకులు సంగీతం శ్రీనివాస్, చొప్పదండి ప్రకాష్, వెలుముల స్వరూప, కాముని వనిత, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, టోనీ, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, అన్ని మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు, మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనీస వేతనాలు అమలు చేయాలని ఎఐటియుసి ఆధ్వర్యంలో వినతి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున సివిల్ డిపార్ట్మెంట్ ఆర్జీ వన్ లో కార్మికులతో కలిసి మాట్లాడుతున్న సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ఎ.గౌస్. సోమవారం హైదరాబాద్లో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు, కనీస వేతనాల సలహా మండలి సభ్యుడు ఎం.డి యూసఫ్ తో కలిసి మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, లేబర్ కమిషనర్ లకు ఇచ్చిన వినతి పత్రం లోని అంశాలపై కార్మికుల కు చెప్పడం జరిగిందని, అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి సోమవారం హైదరాబాద్ సిపిఐ ఆఫీస్‌లో ఏఐటియుసి యూనియన్ నాయకత్వం కలిసి సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపుపై కనీస వేతనాల సలహా మండలి తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గెజిట్ చేసి మేడే కానుకగా అమలు చేయాలని కోరడం జరిగిందని గౌస్ పేర్కొన్నారు.

## పగుళ్లు బారుతున్న సిసి రోడ్డు



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో గత సంవత్సర క్రితమే నిర్మించిన సిసి రోడ్డు పగుళ్లు చూపింది. గత సంవత్సరం మర్చిలో 5లక్షల రూపాయల వ్యయంతో ఈ సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామ ప్రధాన రహదారి నుంచి కొత్త గుడిసెల వరకు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. సంవత్సరం కాగానే ఈ రోడ్డు చివరి భాగంలో సుమారు 20 మీటర్ల మేర రోడ్డు మధ్యలో పగిలింది. సంవత్సరానికే రోడ్డు ఈ విధంగా పగుళ్లు చూపడం పట్ల గ్రామస్తులు నుంచి విమర్శలు వినవస్తున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడంతోనే ఇలా పగుళ్లు చూపిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీనిపై అప్పటి పంచాయతీ రాజ్ ఎఈ వరలక్ష్మి ని ఫోన్లో వివరణ కోరగా, గతంలో తాను పరిశీలన చేసిన సమయంలో సిసి రోడ్డు బాగానే ఉందని, ఇప్పుడు పగుళ్లు చూపడానికి గల కారణాలను నాణ్యత పరిశీలన అధికారుల బృందం పరిశీలించిందని పగుళ్లు చూపిన రోడ్డుకు సంబంధించిన రికవరీ చేస్తామని తెలిపారు.

## ఎన్‌సిసి కల్నల్‌ను సన్మానించిన ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** నూతనంగా నియమింపబడిన ఎన్‌సిసి కల్నల్ అధికారి ఎ.కె. జయంతను మంగళవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్‌లో అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా సమాజ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. యన్‌సిసి విధివిధానాలు చాలా ప్రశంసనీయమైనవన్నారు. పౌరులకు రక్షణ కవచం లాంటివని అభివర్ణించారు. నేటి సమాజంలో విద్యార్థుల్లో దేశభక్తిని రెట్టింపు ఉత్సాహంతో పెంపొందించాలని, దేశాన్ని రక్షించడానికై అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని, తద్వారా సమాజంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. కల్నల్ జయంత మాట్లాడుతూ అల్ఫోర్స్ పాఠశాలలో యన్‌సిసికి సంబంధించిన ప్రణాళికను చాలా చక్కగా రూపొందించడమే కాకుండా వాటిని సకాలంలో అమలుపరుస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, యన్‌సిసి అధికారులు పాల్గొన్నారు.



## సీనియార్టీ ఆధారంగా పారదర్శక క్వార్టర్ల కేటాయింపు

**ప్రజాపక్షం/ మందమర్రి :** సీనియార్టీ ప్రకారం పారదర్శకంగా క్వార్టర్లు కేటాయించడం ద్వారా ఉద్యోగుల్లో న్యాయం పరిరక్షించబడుతోందని పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ తెలిపారు. మందమర్రి ఏరియాలోని సిఇఆర్ క్లబ్‌లో మంగళవారం సింగరేణి సూపర్వైజర్స్ క్వార్టర్స్ కేటాయింపు కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందమర్రి ఏరియకు 20 క్వార్టర్లు అందుబాటులో ఉన్నట్లు ప్రకటించగా, 10 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో సీనియార్టీ ఆధారంగా 8 మంది సూపర్వైజర్ ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించామని తెలిపారు. కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం విజయ్ ప్రసాద్, డివైపిఎం మైత్రేయ బంధు, మేనేజ్మెంట్ ట్రెయినీ ఐఇడి శ్యామ్ పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తులను సకాలంలో అందజేయాలి

**ప్రజాపక్షం / తాండూర్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసిస్తున్న విద్యార్థులకు సరఫరా చేసే ఏకరూప దుస్తులను పాఠశాలలు ప్రారంభమయ్యే సకాలంలోనే అందజేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. యాదయ్య తెలిపారు. మంగళవారం ఆయన ఆకస్మికంగా తాండూరు మండలంలోని కుట్టు కేంద్రం ఏజెన్సీని సందర్శించారు. ఈ సందర్భంగా, కుట్టు కేంద్రంలో ఏకరూప దుస్తులకు సంబంధించిన కుట్టు పనులను పరిశీలించి, పాఠశాలలకు నిర్ణీత గడువు సమయంలో దుస్తులను అందజేయాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లేశం, జిల్లా సెక్టోరల్ అధికారి చౌదరి, ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పి తిరుపతి పాల్గొన్నారు.

# అడవిలో అక్షర జ్యోతి..

### చదువుతో తలరాతలు మలిచే రమేష్ చైతన్యయాత్ర



**ప్రజాపక్షం/ పెంచికల్‌పేట్ :** తలరాతలు మార్చేది చదువొక్కటేనని నమ్మి, మారుమూల గిరిజన గ్రామాల్లో అక్షర జ్యోతులు వెలిగించేందుకు తన జీవన ప్రయాణాన్ని అంకితం చేసిన ఉపాధ్యాయుడు సుందిళ్ల రమేష్. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల చారిగాం పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఆయన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారు. అవార్డులకే పరిమితం కాకుండా, విద్యా చైతన్యాన్ని పల్లెల గుట్టల్లోకి తీసుకెళ్లే మిషన్ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. వేసవి సెలవుల్లో కుటుంబంతో విహారయాత్రలకు వెళ్లాల్సిన సమయంలో, మండుటెండను లెక్కచేయకుండా కాలినడకన గ్రామాలు చుట్టుతూ మైకుతో బలపాలు, ప్లకార్డులు చేతబట్టి ప్రజల్లో అక్షరాస్యత పట్ల అవగాహన పెంచుతున్నారు. అక్షరమే ఆయుధమని, చదువే జీవన మార్గాన్ని మార్చే మార్గదర్శకమని నమ్మిస్తూ అజ్ఞానపు చీకట్లలో మగ్గుతున్న గిరిజన, దళిత, బలహీన వర్గాల మధ్య విద్యా జ్యోతి వెలిగించాలనే తపనతో ప్రతి వారం ఒక గ్రామంలో అక్షర సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులోనూ చింతలమానెపల్లి మండలంలోని పేరపల్లి ప్రాంతం అత్యల్ప స్థితిలో ఉండటం, అక్కడ ఇప్పటికీ 25 శాతం మంది వేలు ముద్రలు వేస్తుండటాన్ని ఆయన ఆందోళనగా పేర్కొన్నారు.

**చదువే తలరాతలు మార్చే శక్తి...**
**సుందిళ్ల రమేష్ ఉపాధ్యాయులు**

పిల్లలందరినీ తప్పనిసరిగా బడికి పంపాలని, చదువే తలరాతలు మార్చే శక్తిమంతమైన ఆయుధమని చెప్పారు. చదువుకునే వయస్సులో పిల్లలను బాల కార్మికులుగా మార్చకూడదని హెచ్చరించారు. మద్యపానం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని పిలుపునిచ్చారు. ఓటును అమ్ముకోవద్దని, అది ప్రజాస్వామ్యంలో గొప్ప హక్కు అని తెలిపారు. వన్యప్రాణులను చంపి జైలుపాలు కాకూడదని, మూఢనమ్మకాల నుంచి బయటపడాలని సూచించారు. బాల్యవివాహాలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుందిళ్ల రమేష్ వంటి ఉపాధ్యాయులు మారుమూల ప్రాంతాల్లో అక్షర స్ఫూర్తులుగా నిలుస్తూ, చదువే మార్గమని ప్రజల మనసుల్లో వెలుగులు నింపుతుండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చైతన్యయాత్రలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. రాకేష్, బి. వెంకటి, పోరెట్టి ప్రజాకర్, పెంచం లచ్చిరాం, దుర్గం రాజు, పోరెట్టి గణపతి, దుర్గం వెంకటి, దుర్గం లచ్చయ్య, కనక, దివాకర్, బద్ది, శంకర్, పెందం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకం

### శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సమాజంలో జరుగుతున్న, అలాగే జరగబోయే నేరాలను అరికట్టడంలోనూ, శాంతిభద్రతల పరిరక్షణలోనూ సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ అన్నారు. మంగళవారం ఏరియాలోని ఝాన్సీ నగర్ (6వ వార్డులో స్థానికుల సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ వేణు చందర్ మాట్లాడుతూ మిగతా ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి తమ ఏరియాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సమాజంలోని శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ వార్డుల్లోని ప్రవేశ, నిష్క్రమణ ప్రదేశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీని ద్వారా ఆ ప్రాంతం మొత్తం నిఘా నీడలో ఉంటుందని, జరిగిన నేరాలను సులభంగా గుర్తించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐ మేకల సంతోష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## చైతన్య, నారాయణ కాలేజీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి



**ప్రజాపక్షం / మంచిర్యాల :** శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ కళాశాలల తప్పుడు ప్రచారాలను విద్యార్థుల తల్లిదండ్రులు నమ్మవద్దని టివియువి, ఎన్ఎస్‌సి విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి), నేషనలిస్ట్ స్టూడెంట్ కాంగ్రెస్ (ఎన్ఎస్‌సి) ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, పూరెళ్ల నితీష్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలోని శ్రీ చైతన్య, నారాయణ కార్పొరేట్ కళాశాలలు రెండు కుమ్మక్కై ఇటీవల వెలువడిన ఐఐటి మెయిన్స్ ఫలితాల్లో ఒకే ర్యాంకు సాధించిన అభ్యర్థి తమ వాడంటే తమ వాడంటూ తప్పుడు ప్రచారాలతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా ముందస్తు అడ్మిషన్ల పేరుతో పిఆర్‌ఒల ద్వారా అడ్మిషన్లు చేస్తూ విద్యాశాఖ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని, ఫీజులను తమ ఇష్టానుసారంగా ప్రతి ఏటా పెద్ద స్థాయిలో పెంచుకుంటూ తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్నారని వారు దుయ్యబట్టారు.ఈ విషయంలో క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు.

# గ్రామీణ నిరుపేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో ఉచిత విద్య




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ సంస్థ ఉచితంగా ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందిస్తోందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ప్రగతి నగర్‌లో తల్లిదండ్రులు లేని వందలాది పిల్లలకు ఐదవ తరగతి నుండి డిగ్రీ వరకు హాస్టల్ సౌకర్యంతో, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్‌యుటిఎఫ్) సహకారంతో ఆసిఫాబాద్‌లో మే 5వ తేదీన ప్రస్తుత విద్యా సంవత్సరానికి 4, 5, 6వ తరగతుల్లో ప్రవేశాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, పరీక్ష కేంద్రం ఆసిఫాబాద్‌లోని బాలుర పాఠశాలలో ఉంటుందని, ప్రవేశ పరీక్షలో తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం నుండి ఒక్కో సబ్జెక్టుకు 20 ప్రశ్నల చొప్పున మొత్తం 80 ప్రశ్నలు ఏకవాక్య సమాధానాల రూపంలో 80 మార్కులకు నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షలో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా వెయ్యి మందిని ఎంపిక చేస్తారని, ఎంపిక ప్రక్రియలో మార్కులతో పాటు అనాథ పిల్లలు లేదా తల్లిదండ్రులు లేని పిల్లలు, నిరుపేద కుటుంబాల పిల్లలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. టాలెంట్ టెస్ట్‌ను ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎక్కువ మంది విద్యార్థులతో రాయించేందుకు ప్రయత్నించాలని కోరారు. పరీక్ష కోసం దరఖాస్తులు ఆన్‌లైన్ గూగుల్ ఫామ్ ద్వారా ఏప్రిల్ 30వ తేదీ వరకు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజకమలాకర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సురేష్ కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడంలో వైఫల్యం




**ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ :** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని కోరుతూ, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని జిఎం కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, హెచ్ఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సారయ్య, సింగరేణి కాలదరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌సిసి డబ్ల్యు ఐఎఫ్‌టియు) రాష్ట్ర అధ్యక్షులు డి. బ్రహ్మానందం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడంలో వైఫల్యం చెందిందని ఆక్షేపించారు. 2013లో కోల్ ఇండియా యాజమాన్యం హై పవర్ కమిటీ వేతనాలను విడుదల చేసినప్పటికీ, ఇప్పటివరకు సింగరేణిలో ఈ పెంపు అమలు కాలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుతామని టిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, 10 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా పెంచలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదగిరి, రాజన్న, అప్పారావు, సదానందం, శ్రీనివాస్ బాబు, శంకర్, సుధాకర్, అప్పలరాజు, సురేష్, బక్కన్న, రమేష్, రాజు, గురువులు ఈశ్వర్, కిరణ్, లచ్చన్న, రమ, విజయ రాజకళ, శోభ, లక్ష్మి , సంధ్యతో పాటు 150 మంది కార్మికులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికరి చేసి సోమవారం బాధితుడికి ఈస్‌గాం పోలీసులు అప్పగించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒలికిల గోపాల్ యొక్క సెల్‌ఫోన్ పోగొట్టుకుని ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ మహేందర్ సిఇఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ లొకేషన్ గుర్తించి సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగించడం జరిగిందని తెలిపారు. సెల్‌ఫోన్ పోయినా , దొంగిలించబడ్డ త్వరగా స్పందించి ఫిర్యాదు చేయాలని దీంతో సెల్‌ఫోన్ రికవరి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హీరామన్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ సంపత్‌లు పాల్గొన్నారు.

## నేడు నాయకపుగూడలో పౌరహక్కుల దినోత్సవం

**ప్రజాపక్షం/తిర్యాణి :** తిర్యాణి మండలంలోని నాయకపుగూడ గ్రామ పంచాయతీలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తిర్యాణి తహశీల్దార్ సూర్యప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ తెగల, షెడ్యూల్డ్ కులాల పట్ల చూపే అంటరానితనం నిర్మూలన, నివారణపై నిర్వహించే ఈ అవగాహన కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, పంచాయతీలోని ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గ్రంథాలయంలో వైఫై ఇంటర్నెట్ సేవలు

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో చదువుకోవడం కోసం గ్రంథాలయంలో వైఫై ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆసిఫాబాద్ మండలం బురుగుడ గ్రామానికి చెందిన గాజుల ప్రసాద్ మంగళవారం తన స్వంత ఖర్చులతో ఈ సేవలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి వివిధ ఉద్యోగాల కోసం చదువుతున్నారని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆన్‌లైన్‌లో చదువుకోవడానికి గ్రంథాలయంలో ఇంటర్నెట్ సౌకర్యం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి, తన స్వంత ఖర్చులతో వైఫై ఇంటర్నెట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. గ్రంథాలయానికి వచ్చే నిరుద్యోగులు ఈ వైఫై సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, బురుగుడకు చెందిన యువకులు గజ్జెల వినోద్, సైధం తిరుపతి, అడపా అశోక్, చిగురు లింగమూర్తి, గాజుల సాయి తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఫిర్యాదు దారులకు అందుబాటులో జిల్లా ఎస్పీ

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో బుధవారం (30/04/2025) రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల బైంసా క్యాంపు ఆఫీస్ లో ఫిర్యాదు దారులకు అందుబాటులో ఉంటారు.జిల్లా భరోసా సిబ్బంది కూడా అందుబాటులో అంటారు.బైంసా సబ్ డివిజన్ లో ఉన్నటువంటి ఫిర్యాదు దారులు ఎస్పీ కి నేరుగా పిర్యాదులు ఇవ్వవచ్చు అన్నారు.

## ఓలాలో చలివేంద్రం ప్రారంభం...



**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని ఓలా గ్రామంలో బస్టాండ్ సమీపంలో మంగళవారం సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.వేసవిలో ప్రజల దహార్తిని తీర్చడానికి ప్రయాణికుల,గ్రామ ప్రజల సౌకర్యార్థం, కోసం బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## గ్రామాభివృద్ధి కమిటీ ఆగడాలను అరికట్టాలి...



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణంలోని బిసి జేఏసి ఆధ్వర్యంలో మంగళవారం ఎంఆర్ గార్డెన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరగట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో శ్రీరామనవమి రోజు గుడికి వచ్చిన గౌడ కులస్తులను విడిసిలు వెళ్లగొట్టడం బాధాకరమని, గ్రామాభివృద్ధి కమిటిల ఆగడాలను అరికట్టాలని ఆర్డివో కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బిసి జేఏసి అధ్యక్షుడు నరసింహాచారి, బిసి జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్, యాదాగౌడ్, ప్రభాకర్, గంగాధర్, దత్తాత్రి, రామాగౌడ్, రవినాథ్, బట్టు నరేందర్, శంకర్, భూమన్న బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజల అవస్థలు

**ప్రజాపక్షం/కాసిపేట :** మంచిర్యాల జిల్లా కాసిపేట మండల పరిధిలోని దేవాపూర్, అచ్యుత్రావు గూడెంలో నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల గౌరవ అధ్యక్షుడు ఆత్రం జంగు డిమాండ్ చేశారు. మోటర్ల మరమ్మతుల పేరుతో గట్రావుపల్లి, తుడుంగూడెం, సాలెగూడెం, సినాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో 20 రోజుల నుండి మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని, పంపుల మరమ్మతులు జరుగుతున్నాయని గత 20 రోజుల నుండి చెబుతున్నారే కానీ నీళ్లు మాత్రం రావడం లేదని ఆయన అన్నారు. కనీసం రెండు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేసినా ఎండాకాలంలో కొంతవరకు సరిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని మండల తుడుం దెబ్బ గౌరవ అధ్యక్షుడు ఆత్రం జంగు ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజలకు తాగడానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడతారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా చూడాలని ఆయన కోరారు.

## ఐద్వా జిల్లా కార్యదర్శి భర్తపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి భర్త బర్కం రవి,పై దాడి చేసిన చామకూర బొర్రన్న,అతని కుటుంబ సభ్యులు వారి అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.నిర్మల్ పట్టణంలోని గొల్ల పేట,ఏఎన్‌రెడ్డి కాలనీ లో ఇల్లు నిర్మాణం విషయమై ఆ ఇంటి వద్దకు వెళ్ళినప్పుడు పక్కనే నివాసం ఉంటున్న చామకూర బొర్రా న్న,అతని కుమారుడు అతని అనుచరులు ప్రసాద,అతని భర్త రవి పై గడ్డపారతో దాడి చేసి చంపడానికి ప్రయత్నించి తల పగలగోట్టారు.ఆరు కుట్లు పడ్డాయి.వెంటనే నిర్మల్ ఎస్ఐ కి ఫిర్యాదు చేశారు.కానీ నేటికి వాళ్ళని అరెస్టు చేయలేదు.సాక్షులున్నప్పటికిని నిజాలు చెబుతున్నప్పటికీ అధికారులు కేసును నీరుగారుస్తున్నారు.వెంటనే వాళ్ళ ని అరెస్టు చేసి అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టాలని సిపిఐఎం,ప్రజా సంఘాలు ఎస్.టి.యు.భవనంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్,సిఐటియు జిల్లా కార్యదర్శి బొ మ్మెన సురేష్,వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ మండల అధ్యక్షుడు బర్కుంట గం గారం బాదితులు బర్కమ్ రవి ప్రసాద్,భువనగిరి సదాశివ్ పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడాలి..




**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను అమలుచేసి,కార్మికుల వ్యతిరేఖ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఐఎఫ్టీయు నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన మంగళవారం ఖానాపూర్ మండలం సత్తనపల్లిలోని బీడి ప్రధాన కార్యాలయ కార్మికులతో కలసి ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో 138వ మేడే గోడ పత్రలను విడుదల చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చికాగో నరగంలో చిందిన కార్మికుల రక్తం,అమరత్వ స్ఫూర్తితో కార్మికులు గ్రామ గ్రామానేన మేడే కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.కార్మిక వ్యతిరేఖంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయలని కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్,మున్సిపల,గ్రామ పంచాయతీ కార్మికులను క్రమబద్దీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.అసంఘటిత రంగాల్లో పనిచేసే బీడి,తదితర కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి పెన్షన్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.జీఎస్టీ నుంచి బీడి పరిశ్రమను మినహాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.బిజేపి ప్రభుత్వం అనుసరింస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రతీఒక్క కార్మికులు ఉద్యమించాలని పిలపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీడి ప్యాకర్ యునియన్ అధ్యక్షుడు బోజన్న,కార్యదర్శి రామ్మోహన్,కోశాధికారి రాజేశ్వర్,పెద్దన్న,బీమ్రావు,శ్రీనివాస్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక సమస్యలపై పోరాడుదాం..!



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** 139వ "మేడే" స్ఫూర్తితో కార్మిక సమస్యలపై పోరాడుదామని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు) రాష్ట్ర సహాయ కార్యదర్శి సూర్య శివాజీ పిలుపు ఇచ్చారు.మంగళవారం నిర్మల్ లో మేడే ప్రచారంలో భాగంగా పోస్టర్స్ విడుదల చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను అమలు చేసి దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని అన్నారు.మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అధిపతులు అంబానీ,ఆదానీలకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం రాసారని అన్నారు.కాంట్రాక్ట్ ఔట్సోరింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి రక్షించాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునారికారి రాజేష్,ఎం.హరిత లు మాట్లాడుతూ బీడీ కార్మికుల కనీస వేతనాల జీ.ఓ ని అమలు చేయాలని,కొపట్ చట్టాన్ని రద్దు చేయాలని,బీడీ కార్మికులందరికీ పీ.ఎఫ్,ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని,బీడీ కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని లేదా కేంద్ర ప్రభుత్వం జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.వీటి సాధనకై చికాగో అమరవీరుల సాక్షిగా పోరాటాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఇఫ్టు జిల్లా నాయకులు గంగమని,సునీత,సాగర,గంగసాగర,వెంకటేష్,రాజన్న,మల్లక్క,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల వేతనలను అకౌంట్లోకి వేయాలి :సిందే కపిల్

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల వేతనలను ప్రభుత్వం జీఓ.ఎంఎస్. నెం.60,జూన్ 11,2021 ప్రకారం వారి యొక్క జీతాలను పెంచాలని వారి యొక్క జీతాలను పెంచాలని వారి బ్యాంకు అకౌంట్ లలో జమ చేసి వారికీ న్యాయం చేయాలని బైంసా ఆర్.డి.ఓ కి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.కార్మికుల కు ప్రతి నేల ఇస్తున్న వేతనంలో భారీగా అవినీతి జరిగింది.అని మాకు అనుమానాలు ఉన్నాయి.కావున ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కలుగ చేసుకోని సమగ్ర విచారణ చేసి కార్మికులకు న్యాయం చేయాలనీ కోరుకుంటున్నాను

## అడెల్లి పోచమ్మ ఆలయ చైర్మన్‌కు ఆలయ దుకాణదారుల సన్మానం..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ ఆడెల్లీ మహా పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గా ఇటీవల పదవి ప్రమాణం చేసిన సింగం భోజగౌడ్ కు డైరెక్టర్ ముసుకు నర్సరెడ్డి,ఆలయ దుకాణ దారుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్ మాట్లాడుతూ అంకితభావంతో ఉండి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.సనాతన ధర్మ విలువలకు కట్టుబడి భక్తులు ఆలయాన్ని సందర్శించిన ఏర్పాట్లు చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో దుకాణదారుల సంఘం అధ్యక్షుడు పైడిమర్రి గంగాధర్,సభ్యులు నరేష్,దినేష్, రాము,సం తోష్,నరేష్, వషీమ్,అక్బర్,అమీర్,సాయికృష్ణ,వెంకటరమణ పాల్గొన్నారు.

## కడెంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై సమీక్ష..

**ప్రజాపక్షం/కడెం :** కడెం మండలంలోని పాఠశాలలలో జరగవలసిన ఎపిసి పనులపై ఏర్పాటైన సమీక్ష సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు హాజరైన ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో 100 శాతం పనులు పూర్తి చేయాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులకు,ఎపిసి పాఠశాల చైర్మన్ లకు చెప్పడం జరిగిందని, దాదాపు 10 నుండి 15 పాఠశాలల్లో ఉన్న చిన్న చిన్న పనులు పెండింగ్ ఉండడం జరిగిందని,రెండు రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆ బాధ్యత ప్రధానోపాధ్యాయులు,చైర్మన్లు తీసుకొని పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి షేక్ హుస్సేన్,పంచాయతీ రాజ్ ఏఈ సూర్యతేజ్,జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు రాజేశ్వర్,లింబాద్రి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,చైర్మన్లు,సి.ఆర్.పి సాలమన్‌నాయక్,రాజేందర్ పాల్గొన్నారు.

## పద్యకవి వెంకట్ కు పద్యపఠన పురస్కారం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** హైదరాబాదు రవీంద్రభారతి సమావేశ మందిరములో మహతీ సాహితీ కవిసంగమం ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం రోజు జరిగిన జాతీయ స్థాయి కవిసమ్మేళనములో కవిసంగమం అధ్యక్షుడు అడిగొప్పుల సదయ్య,సినీ గేయ రచయిత సాధనాల వెంకట స్వామినాయుడు,ఆర్ట్ ఫౌండేషన్ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ,భవాని సాహిత్య వేదిక అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్,ప్రముఖ కవి కొలుకలూరి ఇనాక్ చేతులమీదుగా డా.డి.వెంకట్ పద్యపఠన పురస్కారమును స్వీకరించారు.ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రముఖకవులు రచించిన వివిధ పుస్తకాల ఆవిష్కరణ సభలో ఆయన పాల్గొన్నారు.సంధానకర్త గీతాశైలజ,శతకకవులు,డా.బట్లూరి ఉమాదేవి,పి.వి.వి.యన్ రాజకుమారి,డా.చీదెళ్ళ సీతాలక్ష్మి ,పరిమి వెంకట సత్యమూర్తి లు వెంకట్ ను అభినందించారు.100 మంది కవితాగానం చేయగా నిర్మల్ నుండి వెంకట్ పాల్గొన్నారు.పద్యవైభవముపై పద్యాలను ఆయన అక్కడి సభలో వినిపించారు.

## మత్తు పదార్థాల విక్రయం.

.తహసిల్దార్ ఎదుట ఇద్దరి బైండోవర్..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణం విశ్వనాథ్ పేట్ కాలనీలోని పాన్ దుకాణంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు ఏఎస్పీ రాజేష్ మీనా అక్కడికి చేరుకొని దుకాణంపై తనిఖీలు చేపట్టారు.అనంతరం షేక్ కమర్,షేక్ సోహెల్ అనే వారిని భవిష్యత్తులో ఎలాంటి మత్తు పాదార్థాలు అమ్మకుండా ఉండేందుకు ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాల మేరకు తహసిల్దార్ సంతోష్ ముందు బైండోవర్ చేశారు.

## డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/బోధన్: బోధన్ పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలో గల డంపింగ్ యార్డ్ గత కొన్ని రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి గురైంది. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం అగ్ని ప్రమాదానికి గురైన డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో అగ్ని ప్రమాద వివరాలను కమీషనర్ వెంకట్ నారాయణ ఇంజనీరింగ్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెత్తను కంపోస్టుగా తయారు చేసే యంత్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజు డంపింగ్ యార్డు కు వచ్చే చెత్త వాటిని కంపోస్ట్ గా మార్చడానికి అవసరమైన విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన విధానంపై ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ప్రశ్నించగా అధికారులు సరియైన వివరణను ఇవ్వలేకపోయారు. డంపింగ్ యార్డ్ అగ్ని ప్రమాదంపై సరైన నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, పట్టణ సీఐ వెంకట నారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా మోయినోద్దీన్, మండల అధ్యక్షుడు నాగేశ్వర రావు, నాయకులు తూము శరత్ రెడ్డి, ఆనంపల్లి ఎల్లయ్య, దామోదర్ మున్సిపల్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రూరల్ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి రూరల్ నియోజకవర్గంలోని ధర్పల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపన ప్రారంభోత్సవాలలో పాల్గొననున్నారు. బుధవారం ధర్పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉదయం పాల్గొననున్నారు. కార్యక్రమాలకు మండలాల నాయకులు, కార్యకర్తలు హాజరు కావలని కోరారు.


## కాంగ్రెస్ సీనియర్ నాయకులకు ప్రాధాన్యత లేదని.. దళిత నాయకులు ఆందోళన...



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో రసాభాస చోటుచేసుకుంది,దళిత నాయకుల పట్ల వివక్ష చూపుతున్నారని,సీనియర్లను గౌరవించడం లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సమావేశ వేదిక పైకి ఎస్సీ నాయకులను ఆహ్వానించలేదని ఎస్సీ నాయకుడు ముదుసు సత్యనారాయణ నాయకులను నిలదీశారు.కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్లకు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు సరైన సమాచారం ఇవ్వడం లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొందరు నిలదీశారు.నాయకులకు సర్ది చేప్పే ప్రయత్నించినప్పటికీ గందరగోళం సృష్టించారు.డిసిసి అధ్యక్షుడు కల్పించుకొని వేదికపై ఎస్సీ నాయకులు ఉన్నారని రాదాంతం చేయవదని ఎస్సీ నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏదైనా ఉంటే నాయకత్వానికి చెప్పుకోవాలనీ,సమావేశంలో బహిర్గతం చేసుకోవద్దని హితవు పలికారు.మీడియా ముందు పార్టీని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేయవద్దని సూచించారు.ఈ సమాశానికి రాష్ట్ర పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్,అవేజ్ తో పాటు మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి,మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు విట్టల్ రెడ్డి,రేఖా నాయక్,నారాయణరావు పటేల్,డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు,ఆయా గ్రామాల ఇన్చార్జిలు హాజరయ్యారు.వెనక ఎప్పుడు ఎస్ఎస్సి నాయకులు ఉన్నారని మోసం సత్యనారాయణకు సరిది చెప్పడంతో సమావేశం సాఫీగా సాగింది.

## మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే రోడ్డు ప్రమాదాలు..

నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఇటీవల జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణ,రోడ్డు ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించి పలుమార్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇందులో భాగంగా ఆదివారం మైనర్ డ్రైవింగ్ ల మీద స్పెషల్ డ్రైవ్ చేసి జిల్లాలో సుమారు.100 కేసులు బుక్ చేయటం విదితమే కాగా మంగళవారం జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో 91 మైనర్లకు,107 మంది తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ,అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి వేళల్లో హోటళ్లలో,దాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.అని గ్రహించి,గతంలో దాబాద లాపై ఆకస్మిక తనిఖీ నిర్వహించామని,అదేవిధంగా ఆదివారం మైనర్ డ్రైవింగ్ లపై స్పెషల్ డ్రైవింగ్ చేయటం జరిగిందని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని అందుకే ఇప్పుడు రెండు సార్లు కౌన్సిలింగ్ ఇచ్చి వాహనాలు ఇస్తున్నామని మరల ఇలా తప్పు చేస్తే తల్లిదండ్రుల మీద,వాహన యజమానులమీద చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గతంలో మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వటం వల్ల జరిగిన రోడ్ ప్రమాదాల్లో నష్ట పోయిన వారి గురించి,వారి కుటుంబం ఎలా నష్టపోయింది. అనే విషయాలను కూలంకషంగా వివరించారు. .ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ ఉపేంద ర్ రెడ్డి,ఆర్.ఐలు రాం నిరంజన్ రావు,శేఖర్,రమేష్,రామకృష్ణ,ఆర్.ఎస్ఐలు,పట్టుబడినమైనర్లు,వారితల్లిదండ్రులు,పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ తప్పడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలి..

కాంగ్రెస్ పథకాలపై గ్రామాలలో ప్రచారం చేయండిః పిసిసి పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తుందని,అభివృద్ధి సైతం శరవేగంగా జరుగుతోందని పీసీసీ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్ అవేజ్ లు అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హోటల్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు,అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అనేక పనులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందన్నారు.ప్రభుత్వంపై ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీ లు విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ఇన్నాళ్ల ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను పూర్తిగా అవగాహన చేసుకొని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం అమలు చేసిన రుణ మాఫీ,ఆర్టీసీలో మహిళలకు,ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్లు,ఫ్రీ కరెంట్,రూ.500 కే గ్యాస్,50వేల ఉద్యోగ నియామకాలతో పాటు కాంగ్రెస్ చేసిన కార్యక్రమాల ఘనతను ఇంటింటికీ ప్రతి కార్యకర్త తీసుకువెళ్లాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారని గడిచిన ఏడాదిన్నర కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళల ముందుకెళుతుందన్నారు.అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు పెద్దపీట వేసిందని అన్నారు.

## చిరుత ఆచూకి కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు



ప్రజాపక్షం / ఆర్మూర్ : సిద్దులగుట్టపై సోమవారం చిరుతపులి సంచారం కలకలం రేపిన విషయం తెలిసిందే. దీంతో ఆర్మూర్ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇప్పటికి భయంలోనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఫారెస్టు అధికారులు మంగళవారం గుట్ట ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం కోనేరు పరిసరాలను పరిశీలించారు. చిరుత సంచారాన్ని తెలుసుకునేందుకు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. భక్తులు సిద్దుల గుట్ట సందర్శించటానికి ఒంటరిగా వస్తే ప్రవేశం లేదని గుంపులు గుంపులుగా వస్తే మాత్రమే ప్రవేశం కల్పిస్తామని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఫారెస్ట్ ఆఫీసర్ వెంట ఆలయ కమిటి సభ్యులు సుమన్, చరణ్, పవన్ తదితరులున్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్...



ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలో మంగళవారం నాడు మధ్యాహ్నం సుమారు 2 గం.ల ప్రాంతములో బైంసా టౌన్ ఎస్ఐ కే.గణేష్,సిబ్బంది హెచ్సి అహ్మద్,పిసిఎస్ ప్రమోద్,శరత్,హరిబాబు,బాలజీ,రెవెన్యూ సిబ్బంది నిర్మల్ జిల్లా క్లూస్ టీం లు సంయుక్తంగా నిర్వహించిన రైడ్ లో భాగంగా నిషేదిత గంజాయి అమ్ముతున్న వ్యక్తి ముజామ్మిల్ హుస్సేన్(33),ఇంతకు మునుపు పవార్ వాడి,మలేగామ్,నాసిక్,జిల్లా మహారాష్ట్ర అనే ఒక వ్యక్తిని పట్టుకోవడం జరిగినది.అతను తన చేతిలో ఒక తెల్లటి కవర్ కలిగి ఉన్న ఒక వ్యక్తి పోలీస్ వాహనాలను చూసి పారిపోతుండగా పోలీస్ వారు అతన్ని వెంబడించి పట్టుకొని వారి అధినంలోకి తీసుకొని అతని వద్ద నుండి సుమారు 1కేజీ,140 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనపరచుకొని అతడిని జూడీష్యల్ రిమాండ్ కు పంపించడమైనది.

## బోధన్ లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



ప్రజాపక్షం/బోధన్: దేశ ప్రజలందరూ సమైక్యంగా ఉండి ఉగ్రవాదుల దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండిస్తూ పెద్ద ఎత్తున నిదాలు చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రమేష్ బాబు మాట్లాడుతూ... కాశ్మీర్ లోని పహల్గాం వచ్చిన పర్యాటకుల పైన విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 28మందిని పొట్టన పెట్టుకున్నారని ఉగ్రవాదులకు మతాలు కులాలు ఏవి పనికి రాదని దేశంలో అల్లకల్లోలం సృష్టించటం ద్వారా ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొట్టి అశాంతిని కలిగించటమే వారి ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశ పౌరులందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని, అప్పుడే దాన్ని ఎదిరించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, శంకర్ గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు నన్నే సాబ్, సీనియర్ నాయకుడు గంగాధర్ అప్ప, నాయకులు మల్లేష్, గంగాధర్, పోశెట్టి, కుమార స్వామి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఫోర్స్మెంట్ బృందాన్ని అభినందించిన డైరెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :ఎన్ఫోర్స్మెంట్ బృందాన్ని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి అదనపు కమీషనర్ ఖురేషీ అభినందించినట్లు డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి తెలిపారు. నిషేధిత గంజాయి మాదకద్రవ్యాలను గుర్తించి పట్టుబడిన కేసులో మొత్తం 30 కిలోల డ్రై గంజా, ఒక కారు రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకుని ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినందుకు ఈ అభినందనలు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్ఫోర్స్మెంట్ బృందానికి రూ. 15 వేల నగదు బహుమతిని అందజేసి భవిష్యత్తులో మరిన్ని కేసులను గుర్తించేందుకు కృషి చేయాలని శుభాకాంక్షలు తెలిపారన్నారు. బహుమతిని స్వీకరించిన వారిలో సిఐ స్వప్న ఎస్సై రామకుమార్, సిబ్బంది హమీద్, అవినాష్, విష్ణు, సుఖన్య, శ్యాంసుందర్, సాయికుమార్లు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టిఎఫ్ అసిస్టెంట్ కమీషనర్ ప్రణవని, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిపేదవానికి ఇల్లు అందిస్తాం

## ఒక్కో నియోజకవర్గానికి 10 వేల ఇల్లు ఇవ్వటానికి ప్రణాళిక సిద్ధం : సుదర్శన్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తామని, మనవారు వేరే వారు అనే బేదం చూడబోమని ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు నాయకులు ఎక్కువ సమయంఇవ్వాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం డిచ్‌పల్లిలోని కెఆన్‌ఆర్ గార్డెన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ సంస్థాగత ఎన్నికల జిల్లా అబ్జర్వర్ బల్మూర్ వెంకట్, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి విచ్చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు నాయకులు ఎక్కువ సమయం ఇవ్వాలన్నారు. అలా ప్రజా సమస్యకు తీర్చినప్పుడే ఏ నాయకుడైనా ప్రజా నాయకులవుతారని తప్ప పదవులుగా ఎదుగుతారని గుర్తు చేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు తాగు, సాగునీరు అందాలని ప్యాకేజీ21, 22, 23 ప్రాజెక్టు తీసుకవస్తే దానిని వారి స్వార్థాల కోసం బీఆర్‌ఎస్ నాయకులు ఆపివేశారన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ జిల్లాకు చేసిందేమి లేదని ఈ విషయాలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 300 కోట్లతో అయిపోయే పనిని 3000 కోట్లు పెట్టి కాంట్రాక్టలకు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు చిన్న చిన్న గొడవలు పక్కన పెట్టి రాబోయే ఎన్నికల్లో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలకు సేవ చేసేలా కాంగ్రెస్ నాయకులు లక్ష్యం పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బల్మూరి వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తిస్తుందన్నారు. ఎఐసీసీ అధ్యక్షులు ఖర్గే, ఎంపీ రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ తీసుకున్న నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేలా సమావేశాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజ్, సిఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని పార్టీ సిద్ధాంతాలు నమ్ముకున్న వారిని అబ్జర్వర్లుగా నియమించటం జరిగిందన్నారు. జిల్లాకు కాంగ్రెస్ కార్యకర్తగా రావటం జరిగిందని, జిల్లాలో



అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించేలా సమావేశం నిర్వహించటం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో జై బాపు జై భీం, జై సంవిధాన్ బోధన్ అర్బన్ ఇన్‌చార్జి సత్యనారాయణ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర ఆగో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ ఎమ్మెల్సీలు రాజేశ్వర్, అరికెల నర్సారెడ్డి, ఆకుల లలిత, ఏనుగు రవీందర్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి, నుడా చైర్మన్ కేశవేణు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, ఐడీసీయంయస్ చైర్మన్ తారాచంద్, ఆర్మూర్ వినయ్ రెడ్డి, బాల్కొండ సునీల్‌రెడ్డి, జావిద్ అక్రమ్ వివిధ విభాగాల మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలి

## నూర్జాహాన్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి



**ప్రజాపక్షం/ఎడపల్లి:**మే ఒకటో తేదిన మేడే ఉత్సవ వేడుకలను కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జాహాన్ కోరారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవ వేడుకల గోడ ప్రతులను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూర్జాహాన్ మాట్లాడుతూ.. చికాగో నగరంలో పోరాటంలో మరణించిన ముగ్గురు వ్యక్తుల నుంచి తెల్ల గుడ్డ తీసుకొని రక్తంలో ముంచి ఎరుపు జెండాను మేడే దినోత్సవం గుర్తుగా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఎడపల్లి కన్వీనర్ జంగం గంగాధర్, స్వామి, ప్రతాప్, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్‌లో మేడే ఉత్సవాలు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటి సిబ్బంది సేవల ద్వారానే రాష్ట్రంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మంచి పేరు వస్తుందని, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో మేడేను పురస్కరించుకొని కార్మికుల అభినందన సభ నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటి కార్మికులకు ప్రపంచ కార్మిక దినోత్సవ మేడేను పురస్కరించుకొని కార్మికుల సేవలను కొనియాడుతు కొంతమంది బెస్ట్ వర్కర్లను గుర్తించి వారికి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డాక్టర్ల తర్వాత ప్రాధాన్యత కలిగిన వృత్తి శానిటేషన్, పేషెంట్ కేరని అన్నారు. వీరు పనిచేయకుంటే ఆసుపత్రికి వివిధ రకాల జబ్బులతో వచ్చేవారు ఆరోగ్యంగా తిరిగి వెళ్లడం సాద్యం కాదని అన్నారు. వీరి ద్వారానే ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారని ఆసుపత్రికి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడం కోసం వీరి కృసి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ రవి కిరణ్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జలగం తిరుపతిరావు, ఏడి రాజశేఖర్, నర్సింగ్ గ్రేడ్ వన్, గ్రేడ్ 2 సూపరింటెండెంట్ చంద్రకళ, మెడికల్ కాంట్రాక్టు యూనియన్ నాయకులు హైమద్ బేగం, స్వరూప, భారతి, రాధా, కుమార్, వెంకట్, వెంకటేశ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారుల సర్వే

## సర్వేను వ్యతిరేకించడంతో వెనుదిరిగిన అధికారులు

## నోటీసులు లేకుండా సర్వే చేపడుతారా..? అని ప్రశ్నించిన రైతులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేట్ భూములు కబ్జాకు గురయ్యాయని కొందరు అధికారుల ప్రొత్సహంతో ఈ కబ్జా పర్వం కొనసాగిందని నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామానికి చెందిన కరుటూరి రామాంజనేయ చౌదరి ఆరోపిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందించి దీనిపై సమగ్ర సర్వే చేపట్టి నివేదికలు అందచేయాలని 2024ఆగస్ట్ నెలలో బోధన్ సబ్ కలెక్టర్, జిల్లా సర్వే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో మంగళవారం బోధన్ డివిజన్ ఏడి, ఎడపల్లి మండల సర్వేయర్ లు సర్వే చేపట్టగా సదరు రైతులు సర్వేను అడ్డుకున్నారు. తమ భూముల్లో సర్వేకు ఎవరూ అనుమతులు ఇచ్చారని అధికారులను సదరు రైతులు ప్రశ్నించగా సర్వే పూర్తవ్వకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు. అయితే సర్వేకు తాము వ్యతిరేకం కాదని, సర్వే నిర్వహించే ముందు అధికారులకు తమకు సమాచారం ఇవ్వలేదని, దీంతో సర్వే ఎలా చేపడతారని నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు. సదరు ఆరోపణలు చేస్తున్న వ్యక్తికి ఈ భూములకు ఎలాంటి సంబంధం లేదని, కబ్జా చేశారంటూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి దోహదం:ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ బోధన్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివిదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రి ఆడిటోరియం హాల్ లో మంగళవారం భూభారతి నూతన చట్టంపై రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఈ సందర్భంగా భూ భారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందు పరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రధానంగా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాల క్రమబద్ధీకరణకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ధరణి వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని, ఈ ఏవిధంగా చూసిన ఇది రైతులకు వారి భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించేలా అన్నీ అంశాలను పొందుపర్చారని తెలిపారు.మ్యుటేషన్, రిజిస్ట్రేషన్‌లలో అధికారులు ఎవరైనా కావాలని తప్పిదాలకు పాల్పడితే, అలాంటి వారిపై కేసులు నమోదు చేసేలా భూ భారతి చట్టంలో నిబంధనలు పొందుపర్చారని, తద్వారా పారదర్శకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం పొతంగల్ మండల



కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సదస్సులో భూ భారతి చట్టంపై రైతులకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సదస్సులలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఏసీపీ శ్రీనివాస్, బోధన్ తహసీల్దార్ విఠల్, సాలూరా తహసీల్దార్ శశిభూషణ్, మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, స్థానిక అధికారులు, మార్కెట్ కమిటీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ షీలా శంకర్, నాయకులు గంగా శంకర్, నాగేశ్వర రావు, శరత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# డబ్బులు తీసుకుని బెదిరిస్తున్నారు... న్యాయం చేయండి...

**ప్రజాపక్షం / ఆర్మూర్:** అంకాపూర్‌లోని గ్రామాభివృద్ధి కమిటి పెద్దల సమక్షంలో అన్న శ్రీకాంత్‌కు 73 లక్షలు చెల్లించి రెండు ప్లాట్లు, ఒక ఇల్లు రిజిస్ట్రేసన్ చేసుకున్నానని అంబటి శ్రీదర్ చెప్పారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబటి శ్రీకాంత్, అంబటి శ్రీధర్ అనే ఇద్దరు అన్నదమ్ములు విదేశాలకు వెళ్ళి కష్టపడి ఆస్తులు సంపాదించామని చెప్పారు. తన పెళ్లి అయిన తర్వాత అమ్మ ఆస్తులు పంచి ఇవ్వాలని అన్నకు చెప్పడంతో తీవ్రంగా కొట్టాడన్నారు. దీంతో అమ్మ లక్ష్మి అభివృద్ధి కమిటిని ఆశ్రయించిందన్నారు. విడిసి ఆధ్వర్యంలో ఇద్దరం రెండు ప్లాట్లు, ఒక ఇల్లు గురించి వేలం పాట పాడడం జరిగిందన్నారు. తన వద్ద నుంచి రూ. 73 లక్షలు చెల్లించి రెండు ప్లాట్లు, ఒక ఇంటిని అన్న శ్రీకాంత్ రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాడన్నారు. డబ్బులు తీసుకున్న తర్వాత బెదిరించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో అన్నయ్య శ్రీకాంత్ ఎందుకు రాలేదన్నారు. అంబటి లక్ష్మి మాట్లాడుతూ చిన్న కుమారుదు శ్రీధర్ పెళ్లి తర్వాత ఆస్తి పంపకం చేయాలని చెప్పడంతో పెద్ద కొడుకు శ్రీకాంత్, కోడలు సాహితీ కలిసి కొట్టడంతో విడిసిని ఆశ్రయించానన్నారు. కొడుకులిద్దరు ప్లాట్లు, ఇంటికోసం విడిసి సభ్యుల ఎదుట వేలం పాట పాడడం జరిగిందన్నారు. ఇందులో చిన్న కుమారుడు శ్రీధర్ రెండు ప్లాట్లు, ఇంటిని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించిన తర్వాత పెద్దకుమారుడు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని చెప్పారు. అయితే డబ్బులు తీసుకున్న తర్వాత బెదిరించారని చెప్పడం పద్ధతి కాదన్నారు. సమావేశంలో నిహారిక, స్వరూప పాల్గొన్నారు.

# ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాన్ని అభినందించిన డైరెక్టర్



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ ఎన్‌ఫోర్సుమెంట్ బృందాన్ని డైరెక్టర్ ఎన్‌ఫోర్సుమెంట్ కమలాసన్ రెడ్డి అబినందించి రూ. 15 వేల నగదు బహుమతి అందజేశారు. మంగళవారం హైదరాబాద్ డైరెక్టర్ ఎన్‌ఫోర్సుమెంట్ కార్యాలయంలో నిజామాబాద్ ఎన్‌ఫోర్సుమెంట్ బృందాన్ని అభినందించారు. నిషేదిత గంజా మాదక ద్రవ్యాలను గుర్తించి పట్టుకున్న కేసులో, మొత్తం 30 కిలోల డ్రై గంజా, ఒక కారు, రెండు మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకొని, ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినందుకు గాను నిజామాబాద్ ఎన్‌ఫోర్సుమెంటు బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎన్‌ఫోర్సుమెంట్ అదనపు కమిషనర్ ఖురేష్, నిజామాబాద్ డిప్యూటి కమిషనర్ వి.సోమిరెడ్డి, ఎస్‌టిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ ప్రణవని, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ రావు, సిఐ స్వప్న, ఎస్ఐ రాజ్‌కుమార్, సిబ్బంది హమీద్, అవినాష్, విష్ణు, సుకన్య, శ్యాంసుందర్, సాయికుమార్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి గ్రామస్తుల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఎడపల్లి:**నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగళ్పహాడ్ గ్రామానికి చెందిన మంగలి దేవిదాస్(28) అనే యువకుడు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి గ్రామ సమీపాన గల ఉన్నత తోళ్లబావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. సోమవారం కుటుంబ సభ్యులు, బందువులు, స్థానిక గ్రామస్తులు మంగలి దేవిదాస్ అంత్యక్రియలను నిర్వహించారు. నిరుపేద కుటుంబానికి చెందిన దేవిదాస్ మృతి చెందడం పట్ల గ్రామస్తులు ఆర్థిక చేయూతనిచ్చారు. గ్రామ పెద్దలు, యువకులు కలిసి సుమారు రూ . 32,500 నగదును మృతుని భార్య మంగలి లతకు మంగళవారం అందచేశారు. మృతి చెందిన దేవి దాస్‌కు ఐదు సంవత్సరాల లోపు ఒక కుమారుడు ఉన్నారు. దేవిదాస్ మృతి చెందడం బాధాకర విషయం, తీరనిలోటని గ్రామ పెద్దలు, యువకులు ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంరెడ్డితో పాటు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.